క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల బంద్ ప్రశాంతం



డిచ్‌పల్లి: ప్రభుత్వ విద్యాసంస్థల్లో చోటుచేసుకుంటున్న ఫుడ్‌పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ శనివారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈసందర్భంగా మండలంలోని ధర్మారం(బి) గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పీడీఎస్‌ఈయూ నాయకులు బంద్ చేయించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ.. ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన విద్యార్థులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. నాయకురాలు దేవిక, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించాలి



డిచ్‌పల్లి: ప్రభుత్వ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించి, సిబ్బంది కొరత, రోగుల సమస్యలను పరిష్కరించాలని పీవైఎల్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా డిమాండ్ చేశారు. డిచ్‌పల్లి ప్రభుత్వ ఆస్పత్రి (సీహెచ్‌సీ)లో శనివారం పీవైఎల్, పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పీవైఎల్ నాయకురాలు సంధ్యారాణి, నాయకులు అమూల్య, రజిత, లలిత, మహేష్, మోహన్, మురళి, నవీన్, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం

డిచ్‌పల్లి: దేశంలో సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయినట్లు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చలపతి విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మణిపూర్ అల్లర్ల సమస్య పరిష్కరించంలో ప్రధాని విఫలమయ్యారన్నారు. ప్రజలు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ మాయమాటలకు లోనుకాకుండా వైషమ్య రాజకీయాలను తిరస్కరించాలని పిలుపునిచ్చారు. నాయకులు ఆకుల పాపయ్య, దాసు, వేల్పూర్ భూమయ్య, సూర్యశివాజీ, గంగాధర్,సాయినాథ్,దాసు పాల్గొన్నారు

పాఠశాలలో వేదిక నిర్మాణం



సిరికొండ: మండలంలోని గడ్కోల్ ప్రభుత్వ పాఠశాలలో వేదిక(డయాస్)ను ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూర్ జిల్లా జంగారెడ్డిగూడెంకు చెందిన చంద్రశేఖర్ నిర్మిస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం పాఠశాలలో ఆయన ప్రైవేటుగా ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. శనివారం చంద్రశేఖర్ గ్రామానికి విచ్చేయగా గ్రామస్తులు సన్మానించారు. గ్రామస్తులు హేమంత్‌రెడ్డి, సర్వారెడ్డి, బాల్‌రెడ్డి, చిన్నకొండయ్య, పీజీహెచ్‌ఎం శ్రీకాంత్, ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి



ఇందల్వాయి: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారు ధర్పల్లిలో ర్యాలీ నిర్వహించి, తహసీల్ మాలతికి వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మికులకు రూ.12వేల జీవన భృతి ఇవ్వాలని, వారికి ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. నాయకులు రమేష్, రాజేశ్వర్, బాబన్న, దామోదర్, లింబన్న, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో ఇటీవల విజన్ ఎంపవర్‌మెంట్ జాతీయస్థాయిలో ఏర్పాటుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనలో నగరంలోని స్నేహాసొసైటీకి చెందిన మానసిక అంధ, వికలాంగ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈసందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో సొసైటీ కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి విద్యార్థులను అభినందించారు. సొసైటీ వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ఉత్సవాలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి 9వరకు నిర్వహణ
- నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టనున్న అధికారులు
- షెడ్యూల్ ఖరారు చేసిన కమిషనర్



నగరంలో విద్యుత్ దీపాలతో అలంకరించిన మున్సిపల్ కార్యాలయం

నిజామాబాద్ సిటీ: కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఈనెల 7తో ఏడాది పూర్తిచేసుకోనున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాలు–2024 నిర్వహిస్తోంది. ఈఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నేటి నుంచి ఈనెల 9వరకు 'ప్రజాపాలన విజయోత్సవాలు' నిర్వహించనున్నారు. తొమ్మిది రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో ప్రత్యేకపారిశుధ్య పనులు చేపట్టనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈమేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. రోజువారీ కార్యక్రమాల షెడ్యూల్‌ను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ శనివారం ఖరారు చేశారు. మొదటి రోజు ఆదివారం మున్సిపల్ కార్యాలయంతోపాటు జంక్షన్‌లు, ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించడం. 2న కంఠేశ్వర్ చౌరస్తా నుంచి కోర్టు చౌరస్తా వరకు 2కె రన్ నిర్వహించడం. 3న అర్బన్ డే సందర్భంగా చివరి రోజు వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. 4వ రోజు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ చెకప్‌లు నిర్వహించడం. 5వ రోజు పబ్లిక్ టాయ్‌లెట్లు శుభ్రపరచడం, ప్రభుత్వ పాఠశాలలు, ప్రార్థనా మందిరాల పరిసరాలను శుభ్రపరచడం. మినీ ట్యాంక్‌బండ్‌లు, అమరవీరుల పార్కులు శుభ్రపరచడం. 6వ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 7వ రోజు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్‌లు అందజేస్తారు. 8వ రోజు వీధి విక్రయదారులకు ఇందిరా మహిళా శక్తి, లోన్‌లకు సంబంధించిన చెక్కులు అందిస్తారు. 9వ రోజు (చివరి రోజు) మున్సిపల్ కార్మికులకు అభినందన కార్యక్రమం నిర్వహించి, వారిని శాలువాతో సత్కరిస్తారు. రోజువారి కార్యక్రమాలకు అదనంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు రూపొందించారు. ఈ పనులను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, మెప్మా సీవోలు, వార్డు ఆఫీసర్లకు బాధ్యతలు అప్పగించారు. విజయోత్సవ పనులను మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమాలు, మెప్మా నుంచి స్టాల్స్ నిర్వహణ వంటి కార్యక్రమాలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాలను మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ పర్యవేక్షిస్తారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



గుండారం రైతు వేదికలో సీఎం వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షిస్తున్న అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు



మోపాల్ రైతువేదికలో..

నిజామాబాద్ రూరల్/మోపాల్: రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో రైతు పండుగను పార్టీ శ్రేణులు, రైతులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల సమక్షంలో రైతు పండుగ సంబురాలు నిర్వహించగా.. కార్యక్రమాన్ని స్థానిక రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, కాంగ్రెస్ నేతలు వీక్షించారు. అనంతరం పలు గ్రామాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ నేతలు క్షీరాభిషేకం నిర్వహించారు. రైతు రుణమాఫీ, సన్న రకం వడ్లకు బోనస్ చెల్లింపు, రైతు బీమా పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతుల ఆదరణ పొందుతుందన్నారు. వ్యవసాయశాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి



మోపాల్: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీమేరకు ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్ డిమాండ్‌చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, డీటీకి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. కూలీలకు జాబ్‌కార్డులు ఇవ్వాలని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై దృష్టిసారించాలని తెలిపారు. నాయకులు గంగమల్లు, గంగారాం, మురళీ, నారాయణ, మోహన్, లక్ష్మీ, లలిత, అమూల్య, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడిపై విమర్శలు తగవు

నిజామాబాద్ సిటీ: పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను , ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించడం సరికాదని టీపీసీసీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రాజనరేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డికి మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. మరోసారి నిరాధార ఆరోపణలు చేసినా, నోరుజారినా తగిన గుణపాఠం చెబుతామన్నారు.

ఆహార కల్తీపై చైతన్య సదస్సు

రుద్రూర్: మండల కేంద్రంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు ఆహార కల్తీపై చైతన్య సదస్సు నిర్వహించారు. వినియోగదారులను చైతన్యవంతులను చేసే కార్యక్రమంలో భాగంగా ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో కార్యక్రమాన్ని సదస్సు కొనసాగింది. వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి మాట్లాడుతూ.. ఆహార కల్తీపై వినియోగదారులు చైతన్యవంతులు కావాలని, బాధితులు నష్టపరిహారం పొందేందుకు వినియోగదారుల రక్షణ చట్టం 2019 ద్వారా సాధ్యమవుతుందన్నారు. పంటల స్థాయిలో ఆహార కల్తీ నివారణకు కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కేవీకే కో ఆర్డినేటర్, శాస్త్రవేత్త అంజయ్య తెలిపారు. ఫుడ్ సైన్స్ కళాశాల డీన్ కల్పన, సీసీఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి సభ్యులు పాల్గొన్నారు.

చెక్‌పోస్ట్ తనిఖీ

రెంజల్(బోధన్): మండలంలోని నీలాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శుక్రవారం అర్ధరాత్రి తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక అక్రమ రవాణా జరుగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మార్వై రవి, సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్తం

పాఠశాలకు పుస్తకాల వితరణ



డిచ్‌పల్లి: మండలంలోని రాజారాంనగర్ జెడ్పీ ఉన్నత పాఠశాల లైబ్రరీకి శనివారం 7వ బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్ సురేష్ పుస్తకాలు అందజేశారు. సురేష్‌ను హెచ్‌ఎం శ్రీనివాస్ సన్మానించారు. అసిస్టెంట్ కమాండెంట్ శరత్ కుమార్, ఆర్‌ఐ వసంత్ రావు, ఆర్‌ఎస్సై నరేందర్, సందీప్ రెడ్డి, వికాస్, రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిడ్స్ పాఠశాలలో బ్లూడే



సిరికొండ: మండల కేంద్రంలోని కిడ్స్‌పార్క్ పాఠశాలలో శనివారం బ్లూ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు బ్లూ కలర్ డ్రెస్‌లు ధరించి నృత్యాలు చేశారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్, హెచ్‌ఎం సయ్యద్ ఆసిఫ్, షకీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ కాశీంకు సన్మానం



నిజామాబాద్ రూరల్: హైదరాబాద్‌లోని ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ కాశీంను శనివారం జిల్లాకు చెందిన హరిదా రచయితల సంఘం సభ్యులు ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో సన్మానించారు. సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, గోపాల్, సత్యనారాయణ, గంగాధర్ పాల్గొన్నారు.

సమాచా శాఖ టెక్నికల్ సబార్డినేట్‌కు ఘనంగా వీడ్కోలు




నిజామాబాద్‌అర్బన్: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో టెక్నికల్ సబార్డినేట్‌గా పని చేస్తున్న విద్యానందంకు శనివారం ఉద్యోగులు సన్మానించి, ఘనంగా వీడ్కోలు పలికారు. డిప్యూటి ఎగ్జిక్యూటివ్ సమాచార ఇంజినీర్ ఉమేష్ చంద్ర, మాజీద్, రవూఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సింహ గర్జనకు తరలిరావాలి

నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాలల సింహగర్జన సభకు జిల్లాలోని మాల మేధావులు, విద్యార్థులు తరలిరావాలని మాల జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ అన్నారు. నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జేఏసీ ప్రతినిధులు ఎడ్ల నాగరాజు, చొక్కం దేవిదాస్, ఉదయ్‌కుమార్, స్వామిదాస్, నీలగిరిరాజు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్‌ను కలిసిన నాయకులు



నిజామాబాద్‌అర్బన్: జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డిని శనివారం మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. మాదిగా జేఏసీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో నేటి నుంచి ఈనెల 9వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించనున్నారు. మండలస్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులను కలుపుకోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పనులను వివరించనున్నారు. జిల్లా కేంద్రంలో వివిధ శాఖలు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమలు వాటి అమలు పని తీరు వంటి వాటిని వివరించనున్నారు. ఈమేరకు ఆయా శాఖలు తమ అభివృద్ధి నివేదికలు సిద్ధం చేశారు.

క్రైం కార్నర్

ఒకరి ఆత్మహత్య

బోధన్‌రూరల్: సాలూర మండలంలోని మందర్న గ్రామానికి చెందిన వాగ్మారే రాహుల్ (26) పిల్లలు పుట్టడం లేదని ఆత్మహత్యకు పాల్పడినట్లు బోధన్ రూరల్ ఎస్సై మచ్చేందర్ రెడ్డి శనివారం తెలిపారు. రాహుల్‌కు మహారాష్ట్రకు చెందిన కల్పన అనే మహిళతో ఏ డేళ్ల క్రితం వివాహం కాగా.. ఇప్పటికీ పిల్లలు పుట్టలేదు. దీంతో మనస్తాపం చెంది శుక్రవారం ఆయన ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. గ్రామ శివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈమేరకు భార్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

బోధన్‌లో చోరీ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఆచన్‌పల్లి కాలనీలో తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి చోరీ చేశారు. సీఐ నారాయణ శనివారం తెలిపిన వివరాలు ఇలా.. ఆచన్‌పల్లి కాలనీలో నివాసం ఉంటున్న తడబోయిన ఎల్లమ్మను ఈనెల 28న శక్కర్‌నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కొడుకు శంకర్ తన ఇంటికి తీసుకెళ్లాడు. శనివారం ఉదయం కాలనీవాసులు చోరీని గమనించి వారికి సమాచారం అందించారు. వెంటనే వారు ఇంటికి వెళ్లి చూడగా, బీరువాలో ఉన్న 5తులాల బంగారం, 40 తులాల వెండి పట్టగోలుసులు, రూ. 5వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. ఈమేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా,కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పలువురిపై కేసు నమోదు

ఎడపల్లి(బోధన్): మండలంలోని జానకంపేట గ్రామం శివారులో ఉన్న స్ప్రింగ్ హోటల్ వద్ద గ్రామానికి చెందిన కొంతమంది యువకులు వెయిటర్‌తో గొడవపడ్డారు. ఈ గొడవ కాస్త హోటల్‌పై దాడికి దారితీసింది. మరికొందరు అక్కడికి వచ్చి హోటల్‌లోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. హోటల్ యజమానిని చితకబాదారు. సమాచారం అందుకున్న ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని సీసీ ఫుటేజీల ఆధారంగా పలువురు యువకులపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

జీవన్‌రెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



నందిపేట్(ఆర్మూర్): సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, నాయకుడు వినయ్‌రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండల కేంద్రంలో జీవన్‌రెడ్డి దిష్టిబొమ్మతో కాంగ్రెస్ నేతలు శవయాత్ర నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీవన్‌రెడ్డి అనుచిత వాఖ్యలను వెంటనే ఉపసంహరించకుంటూ, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మంద మహిపాల్, లక్ష్మన్‌గౌడ్, అశోక్‌గౌడ్, దశగౌడ్, జాకీర్, కిష్టగౌడ్, బైండ్ల ప్రశాంత్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

నేటి చిత్రం



రోడ్డు పక్కన పారవేసిన పూలు

రోడ్డు పక్కనే కుళ్లిన పూలు

నగరంలోని పాత అంబేడ్కర్ భవనం సమీపంలోని పూల మార్కెట్ నిర్వాహకులు కుళ్లిపోయిన పూలను సంచుల్లో నింపి రోడ్డుమీదనే వదిలివేస్తున్నారు. కుళ్లిన పూలతో దుర్వాసన వెదజల్లడంతో రోడ్డు వెంబడి రాకపోకలు సాగించేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డుపై కుళ్లిన పూలను తొలగించాలని, వ్యాపారులు రోడ్లుపై కుళ్లిన పూలను వేయకుండ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. –సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



ధర్పల్లి మండలంలో తనిఖీ చేస్తున్న అధికారులు



సిరికొండ మండలంలో..

ఇందల్వాయి: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ మాలతి సూచించారు. ధర్పల్లి మండలంలోని దుబ్బాక, రేకులపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం వారు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. నాణ్యమైన, స్వచ్ఛమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

సిరికొండ: మండలంలోని కొండాపూర్, మెట్టుమర్రి తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీడీవో కేఆర్ మనోహర్‌రెడ్డి, ఎంఈవో రాములు పరిశీలించారు. వంట సామగ్రిని, సరుకులను తనిఖీ చేశారు. భోజనం నాణ్యతతో చేయించాలని సిబ్బందిని ఆదేశించారు. మైలారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ రవీంధర్‌రావు తనిఖీ చేశారు.

అటవీ సంపదను కాపాడాలి



మల్కాపూర్‌తండాలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న అటవీశాఖ అధికారులు



సిరికొండ మండలంలో పర్యటిస్తున్న అధికారులు

నిజామాబాద్ రూరల్: అటవీ సంపదను కాపాడాలని రూరల్ అటవీ సెక్షన్ అధికారి గంగారెడ్డి తెలిపారు. మండలంలోని మల్కాపూర్‌తండా గ్రామాభివృద్ధి కమిటీ కార్యాలయం వద్ద శనివారం 'అడవికి నిప్పు–నివారణ చర్యల'పై అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిచారు. అధికారులు మాట్లాడుతూ.. అడవులకుకు నిప్పు పెట్టినా, అడవి నుంచి అక్రమంగా మొరం, ఇసుక, కలపను దొంగలించిన కఠిన చర్యలు ఉంటాని హెచ్చరించారు. వీడీసీ ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు .

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో శనివారం ప్రజలకు అడవుల రక్షణపై అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. అడవులను నరకడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. అనంతరం అధికారులు అటవీ ప్రాంతాల్లో పర్యటించి, తనిఖీలు చేపట్టారు. సిరికొండ ఇన్‌చార్జి ఎఫ్‌ఆర్వో రవీందర్, మాచారెడ్డి ఎఫ్‌ఆర్వో దివ్య, సెక్షన్ అధికారులు సాయికిరణ్, కృష్ణగీత్, సిబ్బంది పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,800	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	73,630		


– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అమరన్(తెలుగు)-10.25 భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35 రోటీ కపడా రొమాన్స్ - 4.30 10.30
స్క్రీన్-3	మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30 ఇష్క్(తెలుగు)-1.30 రోటీ కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00 . 7.00. 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05
స్క్రీన్-2	మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25. 6.45. 9.10 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50
స్క్రీన్-3	ఝాన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25 ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45 భైరతి రణగల్(తెలుగు)-4.30 లక్కీ భాస్కర్(తెలుగు)-7.25 జీబ్రా(తెలుగు)- 10.40
స్క్రీన్ -4	కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05 రోటీ కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15 ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15 భైరతి రణగల్(తెలుగు)-10.30

లలితామహల్	భైరతి రణగల్(తెలుగు)
దేవి	జీబ్రా(తెలుగు)-11.15,6.15 మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	ఇష్క్ (తెలుగు)